కుష్టు నివారణపై అవగాహన

ప్రతిజ్ఞ చేస్తున్న ఏఎన్ఎం, విద్యార్థినులు, ఉపాధ్యాయులు

వాంకిడి, జనవరి 31: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై బుధవారం ఏఎన్ఎం రుక్మిణి ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. చర్మంపై తెల్లని,ఎర్రని,రాగి వర్ణం కలిగిన మచ్చలు స్పర్శ జ్ఞానాన్ని కోల్పోయి, నరాల్లో నొప్పి, వాపు కలిగి ఉండడాన్ని ప్రధాన లక్షణాలుగా గుర్తించాలన్నారు. ఇలాంటి లక్షణాలున్న వారు పీహెచ్‌సీ, ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు పొందాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఏఎన్ఎం రుక్మిణి కుష్ఠు నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రైసా ఖాతిం, ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మి, శైలజ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

శేష జీవితం సంతోషంగా గడపాలి

ఖైర్‌గూడ ఓసీపీలో రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు

రెబ్బెన, జనవరి 31: ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు శేష జీవితం సంతోషంగా గడపాలని ఖైర్‌గూడ ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ సత్యనారాయణ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియా లోని ఖైర్‌గూడ ఓసీపీ లో ఈపీ హెల్పర్, గ్రేసర్ పర్సె వెంకటస్వామి బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ ప్రవీణ్‌ఫాటింగ్, ప్రాజెక్టు ఇంజినీర్ వీరన్న, సేఫ్టీ ఆఫీసర్ రాజేశ్వర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ వేణు, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, తదితరులున్నారు.

బ్యాంక్ పథకాలపై అవగాహన ఉండాలి

బ్యాంక్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

రెబ్బెన, జనవరి 31: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గోలేటి శాఖ బ్రాంచ్ మేనేజర్ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. గోలేటి గ్రామంలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలు, పొదుపు, బీమా పథకాలపై మ్యాజిక్ షో, మాటలు, పాటల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సలుగు శ్రావణ్, క్యాషియర్ సురేశ్, బ్యాంక్ సిబ్బంది ఇమ్రాన్, జనార్దన్, ఐకేపీ సిబ్బంది రవి, కృష్ణ, తదితరులున్నారు.

ఆసిఫాబాద్ : గుండి పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న సిబ్బంది, గ్రామస్తులు

కాగజ్‌నగర్ టౌన్ : సర్పంచ్‌ను సన్మానిస్తున్న నాయకులు



వాంకిడి : సర్పంచ్ బండే తుకారాంను సన్మానిస్తున్న జడ్పీటీసీ, కార్యదర్శి, సిబ్బంది

సర్పంచ్‌లకు సన్మానాలు

- అన్ని మండలాల్లో వీడ్కోలు సమావేశాలు
- సేవలను కొనియాడిన నాయకులు

ఆసిఫాబాద్, జనవరి 31 : సర్పంచ్‌ల పదవీ కాలం ఫిబ్రవరి 1వ తేదీతో ముగుస్తున్నది. కాగా, ఆయా మండలాల్లో ఆత్మీయ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని గుండి పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ జబరి ఆరుణ, పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో గుండి ఎంపీటీసీ గాదవేణి మల్లేశ్, ఎఎంసీ డైరెక్టర్లు శ్యామ్ రావు, మిట్ట పోషన్న, ప్యాక్స్ డైరెక్టర్ నారా ఆశన్న, మాజీ ఎంపీటీసీ రమేశ్, వార్డు సభ్యులు ప్రవీణ్, మల్లేశ్, రోజా-రాజు, అంజుబాయి, శైలజ, లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు గణపతి, రాజేశ్వర్, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 31 : చింతగూడ కోయవాగు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు సర్పంచ్ చింతపురి లక్ష్మి, ఉప సర్పంచ్ ఆదె రాజు, పంచాయతీ కార్యదర్శి సుశ్మిత, వార్డు సభ్యులను ఎంపీటీసీ సల్మా నిఖితా బేగం, జిల్లా కో ఆప్షన్ మెంబర్ సిద్ధిక్, మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

వాంకిడిలో..

వాంకిడి, జనవరి 31 : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ బండే తుకారాంతో పాటు వార్డు సభ్యులను వాంకిడి జడ్పీటీసీ అజయ్ కుమార్ సన్మానించారు. కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి సాధించాయని, హరితహారం కార్యక్రమంతో గ్రామాలు పచ్చదనంతో నిండిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, నాయకులు, వార్డు సభ్యులు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దహెగాంలో..

దహెగాం, జనవరి 31 : దహెగాం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లను ఎంపీపీ కంబగౌని సులోచన, జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు సన్మానించారు. ప్రజాసేవలో అంకిత భావంతో పనిచేసిన వారికి రానున్న రోజుల్లో మరిన్ని అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్, నాయకులు కంబగౌని సంతోష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

పెంచికల్ పేట్‌లో..

పెంచికల్ పేట్, జనవరి 31 : మండల కేంద్రంలో ఎల్లూరు పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల వీడ్కోలు సన్మాన సభను మండల కో ఆప్షన్ సాజిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాసింగ్, సర్పంచ్‌లు దుర్గం రాజన్న, జాజిమొగ్గ శ్రీనివాస్, సంజీవ్, సుధాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి నాయకులు స ముద్రాల రాజన్న,ఖలీల్ భేగ్, రాజేశ్, భీమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన, జనవరి 31 : నవేగాం గ్రామ పంచాయతీలో సర్పంచ్ వడ్డె మాధవి, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె మాధవి, ఎంపీటీసీ దోమల సంధ్యరాణి, తదితరులున్నారు.

నేడు ఎంపీడీవో కార్యాలయంలో..

ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అన్ని గ్రామాల సర్పంచ్‌లను మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల అధికారులు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్, జనవరి 31 : సర్పంచ్‌ల పదవీ ముగియనుండగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మాధవి ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు వీడ్కోలు సన్మాన సభను ఏర్పాటు చేశారు. సర్పంచ్‌లను జడ్పీటీసీ పంద్రం పుష్పలతతో కలిసి శాలువాలతో సన్మానించారు. ఎంపీవో రమేశ్ రెడ్డి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జైనూర్‌లో..

జైనూర్, జనవరి 31: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల సేవలు అభినందనీయమని ఎంపీడీవో ప్రభుదయా అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులకు సన్మానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవరావ్, ఈవోపీఆర్డీ చంద్రశేఖర్, నాయకులు మెస్రం అంబాజీ, ఎంపీపీ కుమ్ర తిరుమలావిశ్వనాథ్, వైస్ ఎంపీపీ చీర్లె లక్ష్మణ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



రెబ్బెన : నవేగాంలో సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న పంచాయతీ సిబ్బంది

బెజ్జూర్ : సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీడీవో మాధవి, సిబ్బంది

పెంచికల్ పేట్ : ఎల్లూరు సర్పంచ్, వార్డు సభ్యులు

దహెగాం : సర్పంచ్‌లతో ఎంపీపీ, జడ్పీటీసీ, అధికారులు

రాష్ట్ర స్థాయి పోటీలకు జట్టు ఎంపిక

ఆసిఫాబాద్, జనవరి 31 : రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు జిల్లా జట్టు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. ఈ నెల 2, 3, 4 తేదీల్లో మెదక్ జిల్లా తుప్రాన్‌లో జరుగనున్న పోటీల్లో జట్టు పాల్గొంటుందని పేర్కొన్నారు. వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కవిత, భద్రకాళి, పీడీ లక్ష్మి, పీఈటీ చిన్నక్క, జిల్లా కార్యదర్శి గురువేందర్ తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన జట్టు

వచ్చిన డబ్బులు పొదుపుగా వాడుకోవాలి

గోలేటి జీఎం కార్యాలయంలో ఉద్యోగిని సన్మానిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

రెబ్బెన, జనవరి 31: సింగరేణి సంస్థలో పని చేసి విరమణ పొందిన ఉద్యోగులు వచ్చిన డబ్బులు చాలా పొదుపుగా వాడుకోవాలని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ సూచించారు. బుధవారం ఉద్యోగ విరమణ పొందిన ఆఫీస్ అసిస్టెంట్ శ్యాంసుందర్ పాండేను బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏరియా ఎస్వోటూ జీఎం మచ్చగిరి నరేందర్, ఏజీఎం(ఈఅండ్ఎం) తిరుమల్ రావు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలితో పాటు పలువురు ఉన్నారు.

రక్షణ కోసమే షీ టీంలు

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

రెబ్బెన, జనవరి 31: బాలికలు, మహిళల రక్షణ కోసమే షీ టీంలు పని చేస్తున్నాయని ఆసిఫాబాద్ షీ టీం ఇన్‌చార్జి సునీత పేర్కొన్నారు. మండలంలోని నవేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా ఎస్పీ సురేశ్‌కుమార్, అదనపు ఎస్పీ(అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు, మహిళలపై అత్యవసర సమయంలో 100 కు డయల్ చేయాలని సూచించారు. ఆసిఫాబాద్ షీ టీం నంబర్ 8712670564లో సంప్రదించాలని సూచించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్, షీ టీం సభ్యులు శ్రీలతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

మల్టీడిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశం

రెబ్బెన, జనవరి 31: మల్టీ డిపార్టుమెంట్ కమిటీ సమావేశంతో ప్రతి అంశంపై అవగాహన వస్తుందని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి జీఎం కార్యాలయంలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం డిపార్టుమెంట్ సమావేశం నిర్వహించారు. 2023-24 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, 2024-25 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల్లో యంత్రాల వినియోగం, ఉపరితల గనులు, భారీ యంత్రాల వినియోగం, సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళిక తదితర అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించడంతో పాటు ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా సింగరేణి సంస్థ నిర్దేశించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలు అధిగమించడం కోసం తీసుకోవాల్సిన చర్యలపై జీఎం వివరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా ఎస్‌వోటూ జీఎం మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ తిరుమల్‌రావు, ఐఈడీ అధికారి ఉజ్వల్‌కుమార్ బెహరా, డీజీఎం(ఎఫ్అండ్ఏ) రామారావు, ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

మాట్లాడుతున్న ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

- తిర్యాణి ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి

తిర్యాణి, జనవరి 31: ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి సూచించారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కొత్త పాలకవర్గం కొలువుదీరే వరకు అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎంపీవో జావేద్ ప్రగతి నివేదిక చదువుతుండగా, గడలపల్లి ఎంపీటీసీ సార రమేశ్ గౌడ్ జోక్యం చేసుకుని తిర్యాణి పంచాయతీలో సుమారు 70 మరుగుదొడ్లకు సంబంధించిన బిల్లులు గుత్తేదారు కాజేశారని సభా దృష్టికి తెచ్చారు. అవి అసంపూర్తిగా మిగిలియాని తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలు వారి దృష్టి కి తీసుకెళ్లారు. విద్యుత్ శాఖ ఏఈ కవిత మాట్లాడుతుండగా కౌతగాం సర్పంచ్ కోట్నా క గణపతి కల్పించుకొని నాలుగేళ్లుగా ఎర్రబం డ నుంచి గీసిగూడ మీదుగా కౌతగాం వరకు కర్ర స్తంభాలతో విద్యుత్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. మరికొన్ని గ్రామాల్లో వైర్లు వేలాడుతున్నాయని, మరమ్మతులు చేపట్టాలని కోరినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుకు సం బంధించిన సమస్యను సభ దృష్టికి తెచ్చారు. ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం పదవీకాలం ముగిసిన సర్పంచ్‌లను సన్మానించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ కోవ పార్వతి, ఎంఈవో వెంకటేశ్వరస్వా మి, ఏవో తిరుమలేశ్వర్, రేంజ్ అధికారి శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

చింతలమానేపల్లి, జనవరి 31: మండలంలోని రవీంద్రనగర్-1లో నిర్వహించిన పాల్వాయి పురుషోత్తం రావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో రవీంద్రనగర్-1 గ్రామానికి చెందిన సూరజ్ దాస్(ఆదిత్యదాస్) జట్టు, కార్తీక్ జట్టుపై విజయం సాధించింది. విన్నర్, రన్నర్ జట్లకు ఎంపీపీ డుబ్బుల నానయ్య ట్రోఫీతో పాటు విన్నర్ జట్టుకు రూ. 50 వేలు, రన్నర్ జట్టుకు రూ. 30 వేలు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ డుబ్బుల కిరణ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ మిన్నల్ లక్కీకి షీల్డ్‌తో పాటు ప్రైజ్‌మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ డు బ్బుల శ్రీదేవి, నాయకులు డుబ్బుల వెంకయ్య, ఎ ల్ములే మల్లయ్య, సూరజ్ దాస్, జికే మండల్, పం కజ్, ప్రభాకర్, మురళీ, సంజు గైన్, తారక్, కమిటీ సభ్యులు ఇంద్రజిత్ మండల్, మాధవ్ సర్దార్, హరిదాస్, సమరేశ్ మండల్, పరేశ్ రాయ్, బబ్లూ, సుమం తదితరులు పాల్గొన్నారు.

విజేతకు బహుమతి అందజేస్తున్న ఎంపీపీ నానయ్య

జైనూర్ సీఐగా అంజయ్య

జైనూర్,జనవరి 31: జైనూర్ సీఐగా కే అంజయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐ మల్లేశ్ బదిలీపై వెళ్లగా, కే.అంజయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కే.సురేశ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్పీ అభినందనలు తెలిపారు.

96 శాతం బొగ్గు ఉత్పత్తి

- బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

రెబ్బెన, జనవరి 31 : బెల్లంపల్లి ఏరియా లోని గనులు జనవరి మాసంలో 96శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం రవిప్రసాద్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జనవరి మాసానికి సంబంధించిన బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలు వెల్లడించారు. జనవరి మాసంలో 4.00 మిలియన్ టన్నుల లక్ష్యం నిర్దేశించగా 96శాతంతో 3.83 మినియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామని పేర్కొన్నారు. సంస్థ నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అందరి సహకారంతో సాధించామని తెలిపారు. ఏరియా ఎస్వో టూజీఎం మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ తిరుమల్ రావు, డీజీఎం(ఎఫ్అండ్ఏ) రామారావు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బేహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనీయర్ పీవో ప్రశాంత్ లతో పాటు పలువురు ఉన్నారు.

గోలేటి జీఎం కార్యాలయంలో ఉత్పత్తి వివరాలు వెల్లడిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



డీఐఈవోకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్, జనవరి 31 : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలను నడిపిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అవిడపు ప్రణయ్ కుమార్ కోరారు. బుధవారం ఆ సంఘం అధ్వర్యంలో డీఐఈవో నైతం శంకర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా డిగ్రీ,జూనియర్ కళాశాల ఒకే బిల్డింగ్‌లోనే యాజమాన్యం ఏర్పాటు చేసిందని వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకుడు గడ్డల ప్రణయ్ కుమార్ తదితరులు అన్నారు.

ప్రభుత్వ భూమి స్వాధీనం

వాంకిడి, జనవరి 31: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయానికి ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 215 భూమి ఆక్రమణకు గురవగా, రెవెన్యూ అధికారులు బుధవారం తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ మజీత్ తెలిపిన వివరాల ప్రకారం ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని ఐకేపీ ఏపీఎం మహేశ్‌కు అప్పగించినట్లు తెలిపారు. కబ్జా చేసిన స్థలంలో పాతిన సిమెంట్ పోల్స్, ఫెన్సింగ్, మిగతా సామగ్రిని సీజ్ చేసినట్లు చెప్పారు. ఇకపై ఈ స్థలాన్ని పర్యవేక్షిస్తామని, ఆక్రమించాలని చూస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూనియర్ అసిస్టెంట్ జమునా దాస్, సర్వేయర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కబ్జా చేసిన స్థలంలో పోల్స్‌ను తొలగిస్తున్న అధికారులు

విజయవంతం చేయాలి

కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్, జనవరి 31 : కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలన్న డిమాండ్‌తో ఫిబ్రవరి 3న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్యాణ్, తిరుపతి కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి చలో ఢిల్లీ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన జాతీయ విద్యా విధానంతో విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందని ఆరోపించారు. కళాశాల కమిటీ సభ్యులు దుర్గం శిరీష, హర్షిత, రాజేశ్వరి, అంజలి, సాఫియా భాను, అంజన్న, ఆత్రం పోచయ్య, క్రాంతి కుమార్, అశ్విన్ కుమార్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.